



# ఇదీ ఓ డామిట్ కథే!

వజ్రేంద్ర

తపలో సగాన్ని అమ్ముకున్న తర్వాత సొంత ఊళ్ళో అడుగెట్టడం అదే మొదటిసారి నిఖిల్‌కి.

తను సగం చేసుకున్న చిన్నది శిరీష అత్తారింటికి రావడం అదే.

ఆమె కను కొలకులలో బిడియపు బెదురుల చినుకుల చుక్కలు.

ఎడ్ల బండి కుదుపులు. తని వేళ్ళ చిలిపితనానికి ఆమె చురుకు చూపుల అదుపులు.

సంజ వెలుగులు ఆమె బుగ్గల్లో ఉన్నాయి.

అవి నిండుగా కప్పుకున్న పైట పై మెరిసి కేత మొంగాళ్ళ గుసలా కనిపిస్తోంది.

ఎగురుతున్న ముంగురుల సోయగాన్ని చిరుగాలి ఆగి ఆగి చూస్తోంది.

ఆమె పచ్చని పాదాలను చీర కుచ్చిళ్ళు కొసరి కొసరి ముద్దాడుతున్నై.

పొలిమేర వాళ్ళకి స్వాగతం చెబుతోంది.

ఆమెని చూసి ప్రకృతి మురిసి పోతోంది.

కాని, నిఖిల్ చూపులు, ఊహలు తన 'ఇష్టరాళ్ళ'పైకి పోతూ చెరువు రేవు లోకి ఉరికాయి.

ఓరగా ఎగదోపిన కోకలతో, నితంబ భారానికి పెద్ద బిందెల్ని బాలెన్స్ చేస్తూ, చూతాన్ని చుట్టుకున్న మాధవీ లతల్లాంటి చేతులతో మెట్లెక్కే కన్నెల్నిద్దర్నీ చూడగానే బండిలో ఉండలేక పోయాడు.

“హాయ్ చిలకా, ఓ హాయ్ పికిలి పిట్టా!” పిలుస్తూ చప్పట్లు కొడుతున్నాడు.


చివ్వున వెనక్కి తిరిగిన చిలక చిరు కోపం వదిలి

చిలిపిగా నవ్వింది.

పికిలి పిట్ట మొహాన్ని ముడిచి ఎటో తిరిగింది.

శిరీష కళ్ళు ఆశ్చర్యంతో విప్పారయ్యాయి.

“ఓహో కొత్త పెళ్ళి కొడుగ్గారా? ఏరీ ఆవిడ శ్రీమతి?” బండి రాగానే చిలక పలికే నడుస్తూ, “గుడ్ ఈవెనింగ్, నీ బెస్ట్ మూవర్స్‌ని హోయ్ చూరిపయం

క్రొత్త
సాటిలేని
కేమలిన్
పిస్టన్ పెన్నులు
మీ సమయం వృథా కాదు. సిరా వేసేటపుడు ఏమాత్రం ఇబ్బంది వుండదు. కేమలిన్ పిస్టన్ పెన్ను యొక్క నిర్మాణపు తీరు మీ పనిని ఎంతో సులభం చేస్తుంది. ఒకసారి నింపండి. తేడా గమనించండి.

నింపడం ఎంతో సులభం పిస్టన్ క్రిందికి తోయండి. సిరాలో ముంచండి. పిస్టన్‌ను పైకి లాగండి. అంతే– పెన్ను నిండింది!
ఇంజక్షన్ పిస్టన్ పెన్ను 48
SI 792 Tel

చెయ్యలేం? తీపి తగులుతుందనా?” పరిహాసంగా నిఖిల్ని కుదుపుతూంది చిలక.

ఆమె చేయి వూపేస్తూ “ఓయ్ అంటావేం? ‘నిఖిలంగారూ! మీ శ్రీమతిగారా?’ అంటూ మర్యాదగా అడగొద్దూ?” నెత్తిమీద మొట్టాడు హేళనగా.

“ఏయ్ బండె కాళ్ళమీదాదిలేస్తే. పచ్చడై పోతాయ్ వేళ్ళు” కళ్ళతో బెదిరించింది చెవి విడిపించుకుంటూ.

నిఖిల్ భార్యవిధంగా చూపి తీసుకొస్తున్నట్లు చెప్పి బుద్ధుకుని ఆమెకి తన పై వాలో అభిప్రాయం కలగకూడదని “చెల్లాయ్! ఈ పిల్ల ఇప్పుడూ ఇంతే. నువ్వు కంగారు పడకు. నా పేరు రమణి. ఇది గిరిక. ఇదీ, మీ ఒడుద్దులూ క్లాసుమేట్స్. నాకు జాలియుల్లు.”

ఒడాపడా నొట్లాడుతున్న రమణి వైపు వింతగా చూస్తున్న ఆ మార్ధరాలు ‘ఏ విషయంలో?’ అందామనుకుని చిరునవ్వుతో పూరుకుంది.

“చెల్లాయ్! నా ఇల్లు ఈ సందులోనే ఒకసారి తీసుకురావోయ్” అని అటూ ఇటూ చూడకా చెప్పుతూ అటు వెళ్ళి పోయింది రమణి.

గిరిక అనుసరించింది.

నిఖిల్ రమణికి చెయ్యి వూపుతూ, తన ఉనికిని మరిచిపోయాడని శిరీష ఆడ మనసు కొంచెం మూలిగింది.

దారి పొడుగునా గ్రామాల్లోని ఆడపిల్లన్నీ నిక్ నేమ్స్‌తో పిలుస్తూ వేళాకోళాలాడుతూ ఎదురౌతున్న పెద్ద వాళ్ళకి నమస్కరిస్తూ వినయంగా నడుస్తున్న నిఖిల్ శిరీష కళ్ళకి ఒకసారి నవమన్మథుడి వంటివాడిలా, మరోసారి శ్రీరాముడిలా కనబడుతున్నాడు.

ఆడ మనసు ఈసారి పరుగులెత్తింది.

ఇంట్లో సామాను దింపడం ఆలస్యం తన చెల్లెలి కప్పగించి కాఫీ గొంతులో పోసుకుని హడావిడిగా వెళ్ళి పోయాడు అతను.

“స్నేహితులంటే ప్రాణం నా వాడికి. వాళ్ళెవర్నీ నిరాకరించడంకూడా ఉండదేవా కాని వాళ్ళు దర్శి చూపిస్తాడు. పిచ్చి నన్నాని” మెటికలు విరిచింది అత్తగారు.

“ఆడపిల్లల తోటేనా మీ అబ్బాయి” ఆశ్చర్యకరంగా చురుగ్గా అడిగింది, శిరీష.

“కొందరు మగాళ్ళకూడా ఉన్నారమ్మాయ్” నిజం ఒప్పుకుందామె.

పొద్దుపోయి హుషారుగా వచ్చిన భర్తని చూసి “అప్పుడే వదిలేశారేం మీ మిత్రులు” ఈసడింపుగా సణిగింది.

మధురోహలతో పొన్నుపై ఆమెను చేరి దగ్గరకు తీసుకోబోయాడు నిఖిల్.

అసహనంగా తొలిగి పడుకుంది.

“ఓహ్ అదా సంగతి” అంటూ ఆమె అలా ఉండటానికి కారణం అర్థమయినట్లు విలాసంగా నవ్వేసి ప్రత్యేకతగా చూశాడు.

ఆమె చూపుల చెర్నకోల చురకలు అతని మనసుకు మరువు మొలకల పుంకలయ్యాయి.

కావల్సిన ఎఫెక్టులో ఒంగిన సెక్సీతారని కెమెరా మెన్ చూపినట్లు చూశాడు.

తన శృంగార లీలలు ఆమె నుదుటికెక్కించాలనీ, ఈసుతో కందిపోయిన ముఖాన్ని ముద్దాడాలనీ, తన అందాన్ని మెచ్చుకునే వారిని చూపి శిరీషకి గొప్పతనం తెలియాలని అతని కోరిక.

అందగాడే కాని సకల గుణ అభిరాము కృష్ణుడను కోలేదు. తన వాళ్ళు ఇతన్ని గురించి ముందే సరిగా తెల్సుకోవాల్సింది. చూస్తే నాలుగు “చవుల” వాడనిపించింది శిరీష మనసుకి.

అడుసు తొక్కాం. ఇహ కడుక్కునే యత్నం చెయ్యాలి? ఎలాగ—ఆమె ఆలోచన.

పదుంకొద్దీ ఉన్న అమ్మరాళ్ళ లిస్టులోని కొందరితో తనకున్న ప్రత్యేక పరిచయాల్ని గుర్తుకు తెచ్చుకుని నవ్వుకుంటున్న భర్త!

అదమరిచి నిదురిస్తున్న శిరీష లేత తామరాకు మీది కనకాంబరపు దండలా ఉంది.

ఆమె నల్లటి కురుల నలుపుని మరు మల్లెల చెండు మరింత తెల్లనై రాత్రింబవళ్ళ వరుసలా తేడా చూపుతూ తెల్లవారితే కలిగే దూరాన్ని చూపిందేమో?

నిఖిల్ శిరీషను తనవైపు మత్తుగా లాక్కున్నాడు.

కనురెప్పలు మెల్లగా విప్పినపుడు ఆమె కళ్ళు నల్లని మేఘం వదిలిన సూర్యబింబం రెండైనట్టు, అనిపించి అదిరిపోయాడు నిఖిల్.

కుబుసం విప్పిన కోరిక చీలిపోయింది.

ఆమె చూపులోని నిర్భావపు కాంతి దిమ్మగా వెలిగే బల్బు కూడా దాచలేకపోయింది.

నిఖిల్ ముఖం మరింత డిమ్మైంది.

ఈమె నర్థం చేసుకోకుండా తను అలా ప్రవర్తించకుండా ఉండాల్సింది—అనిపించింది. కానీ ఒకరికోసం తన అలవాట్లు, సహజ లక్షణం చంపుకోవాల్సిన ఖర్మమేం?

భరించవలసింది భార్య. తనని నిగ్రహించడానికి ఆమె ఎవరు?

చిరాకుపడి తాత్కాలికంగా శిరీషను మరిచి పోయాడు. తన నేస్తాల అనుభూతుల్ని నెమరు వేసుకుంటూ నిద్రపోయాడు.

సంతకం పెట్టి ఉన్న కన్నెల ఫోటోలొక్కొక్కటి చూపిస్తూ, వాళ్ళు తను పెళ్ళి చేసుకోకపోయినా నా కౌగిట్లో కరగాలని కోరుకునేవారని చెప్తున్నాడు.

ఆమె మనఃకుసుమాన్ని సూదితో గుచ్చిపెట్టి రేకు రేకునా గుచ్చినట్టు గిజగిజలాడింది.

మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టు మర్నాటి మధ్యాహ్నం తనని చూడడానికి వచ్చిన బాల, వయో, వృద్ధ కన్యలతో నిఖిల్ వేళాకోళాలు, ద్వంద్వార్థ పద ప్రయోగాలు, నవ్వుల కేరింతలు, ఒదో ‘ఫ్రీ’ లా సొసైటీలా, అతి స్వేచ్ఛాయుతులైన వానరావళిలా కనబడింది.

వీధి గుమ్మం లోకి కూడా రానీయని తన తండ్రి కట్టుబాట్లు, బావలతో కూడా వేళాకోళ మాడనివ్వని కఠిన గాంభీర్యం, తల్లి చివాట్లు గుర్తు వచ్చి వాళ్ళ వ్యక్తిత్వాలకి జోహారు చేసింది మనస్సులోనే.

ఈయన మగాడు. నెగ్గుకు పోతున్నాడు.

వాళ్ళకైనా బుద్ధి ఉండొద్దూ! అందుకనే

అన్నేళ్ళు వచ్చినా పెళ్ళవడం లేదు కాబోలు. వాళ్ళ వెంగళ్ళే తనముందిలా ప్రవర్తిస్తే ఏభాయించేగంద?

ఛీ. ఛీ. పెళ్ళయ్యే వరకు ఒక బాధ, ఇది మరో బాధ.

"మితభాషిగా ఉండే మీా ఆవిడ?"

"అందకత్తెనన్న గీర కాబోలే?"

వాళ్ళు విసిరే ఎన్నో విసుర్లకి నిఖిల్ నవ్వుల జవాబులు ముక్కలైన మనసుకి కారం రాస్తున్నట్టుంది. ఆమె గుండె 'బాయిలం'లో కన్నీళ్ళు కళాపెళా ఉడికి రెప్పల తలుపుల్ని ఎగరకొట్టి ఉబికి వస్తున్నై.

చెరువు దగ్గర గుడిపాకి ఆడబడుచుని తీసుకొని షికారు వచ్చిన శిరీషకి రమణితో, నిఖిల్ చనో స్తంభానికి ఆనుకొని కబుర్లు చెప్పుకోవడం చూడగానే ఆత్మహత్య చేసుకోవాలనిపించింది.

ఆత్మహత్యలు, ఆడబడుచు వారిస్తున్నా వినక తన పుట్టింటికి వెళ్ళిపోయింది.

విషయం విన్న నిఖిల్ ఈ పరిణామాన్ని వూహించక పోవడంతో షాక్ తిన్నాడు.

ఆడది తనే పొగరుగా ఉంటే కలిపి కాపురం చేయడం అసంభవమేనా?

చిలిపిగా ఉన్నంతమాత్రాన, ఏకాంతంగా కబుర్లు చెప్పుకున్నా, పతితులు భ్రష్టులు అనే తన ఉద్దేశ్యమేనా?

లోకల్ టపాలో ఉత్తరం వేసి వెళ్ళిందేమో శిరీష, రమణికి మర్నాడు వచ్చింది.

అందుకొని ఆశ్చర్యంగా చదువుకుంటున్న ఆమె కుమిలిపోయింది.

నిఖిల్ని గుడి దగ్గరకు రమ్మని తమ్ముడితో కబురు పంపింది.

శిరీష వెళ్ళిపోవడాన్ని తేలికగా తీసుకున్న నిఖిల్ రమణి ఆహ్వానాన్ని మరోలా వూహించుకున్నాడు.

తుర్రుమంటున్న వూహతో గాలికి సందిచ్చి సందిలని పొందుదామని వస్తే.

ఉరిమి చూస్తున్న చూపుల తూపులతో, అగ్నికణాలు కురిపించిందామె.

"చనువిచ్చాను తప్ప తను వర్పించానా? చిన్న పిల్లల్లా ఆడుకున్నాం గదా లేని నా బ్రతుకుతో చెలగాటమాడక!"

"శిరీష ఎంత అసహ్యంగా రాసిందో చూడు. నేను కులటనా? ఆమె దృష్టిలో అలా పడేలా చేసింది నువ్వే. వయసు వచ్చింది గాని మనస్సెదగలేదు నీకు. ఏ భార్య తన భర్తకి మరో స్త్రీతో సంబంధాన్ని క్షమించదు. తాత్కాలికంగా బెదిరింపులకి లొంగినా మనస్ఫూర్తిగా అర్పించుకోదు. శీలవంతురాలైతే, చస్తుంది కూడా."

"నీ తెలివి తక్కువ చూస్తే ఎంత కంపరమేస్తుందో విన్న తెలిసిన వాకు అంత జాలేస్తుంది."

ఆవేశం ఆపుకోలేక తొందరగా మాట పడి సందుకు వెక్కి వెక్కి ఏడ్చేస్తుంటే మాతే పోయింది నిఖిల్‌కి.

శిరీష ఆత్మహత్య చేసుకోదు గదా?

వణవణ వణికాడు.



పాపం-పొట్టకోసం

ఫొటో : పి. శివన్నారాయణ

రమణి రెండు చేతులూ పట్టుకుని క్షమించమని కోరాడు.

"పో శిరీషని కాపాడుకో, మీరు సుఖంగా ఉంటే అంతేచాలు" కళ్ళ చెంగుతో ఒత్తుకుంటూ వెళుతుంటే ఆమె వ్యక్తిత్వం 'ఎవరెస్టు'లా, తనో చిన్న రాయిలా, ఆమె హృదయం 'పసిఫిక్కు'లా తనో చిందులాడే కొండ వాగులా భేదించుకున్నాడు.

సూట్‌కేసుతో, అత్తారింట అడుగు పెడుతోన్న నిఖిల్ని పెద్ద బావగారిది భార్య విజయ ఆహ్వానించింది.

అమాంతానికి సామాను వదుకాడే లేని చూపుకి దాటి కొబ్బరి తోటలోకి డైరెక్టు చెప్పింది.

వడివడిగా అడుగులేస్తూ వెడుతున్న నిఖిల్‌కి నవ్వులు వినబడి బ్రేకు పడింది.

అటు పోయేసరికి ...

ఒక హిప్పీ కుర్రాడి భుజంమీాద చెయ్యేసి శిరీష వినబడి నవ్వుతోంది. పైట జారినా చూసుకోవడం లేదు. జారిన పైటని మరో కుర్రాడు గబగబా కొబ్బరి చెట్టుపై కిందకి వంచి ఆకులకి ముడేసి, వదిలేశాడు. రివ్వున పైకి పోయే పైటని కేరింతలు కొడుతూ అందుకోవాలని చూస్తుంటే ఆశ్చర్యంతో కొట్టుకుంది.

పైకి కోపం లోపల సంతోషంలా ద్వంద్వ ప్రకృతిలా కనబడింది నిఖిల్‌కి.

"ఛీ. ఏమిటా చిలిపి పనులు?" ముద్దుముద్దుగా కసురుతున్న శిరీషపై విపరీతమైన కోపం వచ్చింది.

ఆ హిప్పీలని పెళ్ళిలో చూశాడు. ఎవరో గుర్తు లేదు.

"నన్ను విమర్శించిన ఈ రాస్కెల్ పతివ్రతలా కబుర్లు చెప్పి ఇప్పుడు చేస్తున్న పనేమిటి? రమణిని అంత మాటలంటుందా?"

తన కొత్త చొక్కా చాకలి వాడు వేసుకుని తిరుగుతుంటే ఎదురుగా చూసినట్టు, చాటుగా హీరోయినింట్లోకి వెళ్ళే హింకిడ్డై రక్తరెడురైనట్టు.

అలాని మనోవాపరం రమణి వలుకుల నిషాలో ఉండి, హిప్పీలతో శిరీష కేరింతలు విప్పుల్ని లెక్కించడమేమో, బందులు మొదలెట్టింది.

"హాయ్ నిఖీ! ఇదేనా రాక" అంటూ వాళ్ళెదురుగా ఒళ్ళో వాలిపోతుంటే ఆమె వెకిలితనానికి, అతిచనువుకి అపార్థం చేసుకుని వాళ్ళముందు అవమానంగా ఫీలై శిరీషని చాచి లెంప మీాద కొట్టాడు.

'కుయ్యో' మని బుసకొట్టి ఎగిసిపడే గుండెలతో, నీళ్ళు తిరిగిన కళ్ళతో పళ్ళు కొరుకుతూ—

"నా చనువుని కాదని కొట్టే నువ్వు మీా వూళ్ళో చేసిందేమిటి? నన్నెందుకు చిత్రహింస చేశావు. వీళ్ళని తీసుకుని నీ ప్రియురాళ్ళ ఇంటికి వెళ్ళి రేపే 'భాగోతం' కట్టి వస్తా. ఇలాగే తందానాలడతా. నువ్వు గొల్లుమని ఏడుస్తుంటే మీా వాళ్ళు చూడాలి"

"ఆయ్! 'నువ్వు' అంటావా నన్ను. నీ మొగుణ్ణి, మొగాణ్ణి. నాలా నువ్వంటే ఒప్పుకోను, క్షమించను" చిరాకు పడ్డాడు.

"నేను సరైన భార్యను. శీలంలేని మొగాడి చెయ్యి పడితే నా ఒంటి మీాద తేళ్ళూ, జర్రులూ పాకినట్టుంటుంది. నేనూ క్షమించను నిన్ను" మొండిగా చెప్పింది.

"పతితురాలితో కాపరం చెయ్యడానికేమడూ ఒప్పుకోడు విడాకులిచ్చేస్తా, రెడీగా ఉండు." బెదిరించాడు హిప్పీల్ని తిట్టాడు.

"రమణితో తిరిగినవాడివి నువ్వే పతితుడివి నువ్వా నన్ను ఎంచేది?" గర్జించింది.

"ఏం కూశావ్ ఆ పవిత్రురాలిని. . ."

"ఆవు, నువ్వే చెప్పావుగా మీా సంబంధాన్ని బుకాయిస్తావేం?"

"సరదాకి నిన్నేడిపిద్దామని అన్నాను. ఉత్తరం చదువుకుని ఎంత ఏడ్చిందో తెలుసా. మరోకత్తెైతే చెరువులోనికి దిగును. నేరం మరీ బలపడుతుందని నాకు చివాట్లు పెట్టి పంపించింది. వెంటనే వెళ్ళి ఆమెకి క్షమార్పణ కోరుకో. అదే శిక్ష నీకు."

"నేనూ సరదాగా నిన్నేడిపిద్దామని ఈ నాటకం ఆడాను. వీళ్ళు మా పిన్ని కొడుకులు. నా కన్నయ్యలు వాళ్ళని అపాలజీ కోరుకో, అదే శిక్ష నీకు."

మాటకు మాట, దెబ్బకు దెబ్బ.

మాటలొచ్చిన కుక్కని 'ఉస్కో' అంటే 'ఉస్కో' అందట. అంతకోపంలోనూ నవ్వొచ్చింది.

"దీన్నేం చెయ్యాలి? ఇది దీనికి పుట్టిన బుద్ధి కాదు. టిట్‌ఫర్ టాట్, దామిట్ కథ అడ్డం తిరిగింది.' వీరగిరిశంలా పోజు పెడుతుంటే నవ్వు వినిపించి వెనుదిరిగాడు.

చప్పట్లు కొడుతూ 'విజయ'

"పిచ్చి తమ్ముడూ! ఆడదాన్ని మనస్పెరిగి నడుచుకోవాలి. చాటుగా నువ్వేం చేసినా తెలియనంతవరకు నిన్ను నమ్ముతుంది. గుట్టుగా తిరగమని కాదు. అది ఆమెకి చెబితే ఇంత ప్రమాదం! ఇందరికీ పంచే ఆ ప్రేమ ఉన్న నీ గుండె. . నిజంగా గుండిగే. ఎదురు తిరిగిన పిల్లి. . .పులితో సమానం. ఏదీ షేక్‌హాండిచ్చుకోండి."

హిప్పీలు కొత్త షర్ట్స్‌తో ప్రతి లయల్లా బజపడ్డారు.

సిగ్గులి మొగ్గ ఆకు చాటున ఒదిగినట్టు నిఖిల్ హస్త పత్రాలలో శిరీష కుసుమమయ్యింది.

*